జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, డిసెంబర్ 18, 2025 పేజీలు: 6







## జిల్లాలో పంచాయతీ ఎన్నికలు

# విజయవంతం

- -ఎన్నికల సిబ్బందికి అభినందనలు
- -నూతన సర్పంచులకు,ఉప సర్పచులకు,సభ్యులకు శుభాకాంక్షలు
- -జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ :డిసెంబర్ 17ప్రజా జ్యోతి**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 453 గ్రామ పంచాయతీలకు మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా,విజయవంతంగాముగిసాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులను,సిబ్బందినికలెక్టర్ అభినందనలు తెలిపారుజిల్లాలో ఎన్నికల నిర్వహణకు సహకరించిన అధికారులు,ఉద్యోగులు,పోలీసు సిబ్బంది,అలాగే ఓటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సమయంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామన్నారు.

-మిగతా 2లో..

## సర్పంచ్‌లే గ్రామాల

# బలమైన పునాది

- - రానున్న ఎన్నికల్లో పార్టీ గుర్తుతోనే పోటీ
- - సర్పంచ్‌లకు లీగల్ సెల్ ఏర్పాటు : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



2లో

## ముగిసిన పల్లె పోరు

**పోలింగ్,కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

**జిల్లాలో ఐదు మండలాల్లో 88.36 శాతం పోలింగ్ నమోదు**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా కొనసాగాయని కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియో గించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం

-మిగతా 2లో..

## నిర్వాసితులకు న్యాయం

# జరిగేనా?

- -శ్రీశైలం డ్యాం నిర్మాణం శంకుస్థాపన చేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నీల సంజీవరెడ్డి
- -డ్యామ్ నిర్మాణంలో నీటిముంపుకు గురైన 117 గ్రామాలు
- -98 జీవో ప్రకారం నిర్వాసిత బాధితులకు ఉద్యోగం నష్టపరిహారం
- -జటప్రోలు బహిరంగ సభలో ముఖ్యమంత్రి నిర్వాసితులకు ఇచ్చిన మాట ఎక్కడ
- -46 మంది నిర్వాసితులు హైకోర్టును ఆశ్రయించగా నిర్వాసితులకు హైకోర్టు 98 జీవో కింద ఉద్యోగాలు జడ్జిమెంట్ తీర్పు
- -నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంలా నిర్వాసితుల ఫైలు



**కొల్లాపూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

శ్రీశైలం డ్యాం నిర్మాణం కొరకు నీల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన శ్రీశైలం డ్యాం నిర్మాణంలో 67 గ్రామాలు నేటి ముంపుకు గురయ్యాయి. 1980లో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు కారణంగా పూర్వ ఆంధ్ర ప్రదేశ్ లో 117 గ్రామాలు మునిగాయి వీటిలో ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర లో మహబూబ్నగర్ జిల్లాలోని 67 గ్రామాలు భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన నిర్వాసితులు 98 జీవో ద్వారా నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వము ఉద్యోగంతో పాటు అవసరమైన వసతులు కల్పిస్తామని హామీలు ఇవ్వడం. సొమ్ము ఒకరిది సోపు ఇంకొకరిది అన్న సామెత మాదిరిగా ఉన్నది 98 జీవో బాధితులది శ్రీశైలం నిర్వాసితుల పోస్టు హెల్పర్ అనే దానిపై నిన్న హైదరాబాదుకు కొంతమంది నిర్వాసితులు వెళ్లారు ఈ. న్. సీ. జల సౌధ ఆఫీసులో నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ పటేల్ ను నిర్వాసితులు దళితమంత్రి దామోదర నరసింను కలిశారు. నాగర్ కర్నూల్ 50 పోస్టులు గద్వాల

-మిగతా 2లో..

# సర్పంచ్‌లే గ్రామాల బలమైన పునాది

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్‌నగర్, హన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికలు పార్టీ గుర్తుతోనే జరుగుతాయని, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ అధిక సంఖ్యలో స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ.3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి హడావుడిగా ఎన్నికలు నిర్వహించిందని విమర్శించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాల్సి ఉంటుందని, ఆ నిధులను ఆపే హక్కు ఏ ఎమ్మెల్యేకు లేదా నాయకుడికి లేదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లకు న్యాయ సహాయం అందించేందుకు పార్టీ తరపున లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి బయటపడితే ప్రభుత్వానికి పరువు పోతుందనే ఉద్దేశంతో 'యూరియా యాప్'ను తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకో రెండేళ్లే ఉంటుందని, మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. మీరు ఐదేళ్లకు గెలిచారని, మిగిలిన సగం కాలం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాభివృద్ధి పనులు పూర్తి చేసుకుంటారని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అదే పట్టుదలతో మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా రాణించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యాన్ని కోల్పోకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రజలు నమ్మి ఇచ్చిన పదవిని గ్రామాభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో వినియోగించాలని సర్పంచ్‌లకు సూచించారు.

ఈ సమావేశంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఎక్కువ స్థానాలు పార్టీనే గెలుస్తుందని అన్నారు. పార్టీకి పట్టుకొమ్మలుగా ఉన్న నాయకులు, కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుపై సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, మహబూబ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆంజనేయులు, రహమాన్, సీనియర్ నాయకులు కొండ లక్ష్మయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, అల్లావుద్దీన్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం జరిగేనా?

జిల్లాకి 50 పోస్టులు మహబూబ్నగర్ జిల్లాకు 50 పోస్టులు మొత్తం కలిపి 200 పోస్టులు ఉన్నాయి అని మాకు సమాచారం సి.ఈ. నాగేంద్ర వివరించారు మీలో ఎవరైనా పేదరికం ఉన్నవారు ఉంటే మీ యొక్క జిల్లాలో పోస్టులు అప్లై చేసుకోమని సమాధానం చెప్పారు. శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో కింద కేటాయించిన 2000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం మాట ఇచ్చింది ఆ మాట పైన మేము అడుగుతున్నాము 2000 మందికి ఉద్యోగాలు తప్పనిసరిగా కల్పించాలని 98 జీవో బాధితులు అధికారులను కోరారు. 98 జీవో బాధితులు మినిస్టర్లను కలెక్టర్లను ముఖ్యమంత్రి కలవడం జరిగింది కానీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు 98 జీవో బాధితుల పరిస్థితి.అయితే కర్నూలు జిల్లాకు చెందిన 50 గ్రామాలు మునిగితే అందులో దాదాపు 2500 మందికి నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించింది కానీ పాలమూరు జిల్లాలో 67 గ్రామాలు మునిగిపోయిన అందులో 235 మంది నిర్వాసితులు మాత్రమే ఉపాధి కలిగింది అనంతరం 2014లో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఎంపిక కమిటీ డి ఎస్ సి ని ఏర్పాటు చేశారు జీవో నిబంధన ప్రకారం నిర్వాసితులను ఉద్యోగాలకు దాదాపు 2000 మంది అభ్యర్థులను గుర్తించింది. అందులో భాగంగా నిర్వాసితులను 400 మంది అభ్యర్థులు జిల్లా కలెక్టర్ మరియు ఎస్సీ ఈ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించుకున్నారు ఈ సమస్య పైన నిర్వాసితులు తెలంగాణ సీఎం ప్రగతి భవనం లో జరిగే ప్రజావాణి కి హాజరై ముఖ్యమంత్రికి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు. 2023లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 16 సి ఏ డి విభాగం ఓఆర్ తేదీ 10. 2023. సంవత్సరం నుండి నమూనాను 4601/%ంతీశ్రీ/ూ%2/2021. జారీ చేశారు తగిన ధ్రువీకరణ తర్వాత అరుదులైన నిర్వాసితులకు ఉపాధి కల్పించడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వ తీసుకున్నది వనపర్తి జోగులాంబ గద్వాల నాగర్ కర్నూల్ మరియు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉపాధి కల్పించడం ద్వారా 15-0.14- 1996 సంవత్సరం జీవో ఎంఎస్ నెంబర్ 98. సి.ఎ.డి. డిపార్ట్మెంట్ కింద చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చండి. తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో బహిరంగ సభలో శ్రీశైలం బాధితుల గురించి మాట్లాడి ఉద్యోగ భద్రతలు కుటుంబ నష్టపరిహారాలు కల్పిస్తామని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో మంత్రులు హామీ ఇవ్వడం నాటి నుండి నేటి వరకు నిర్వాసితుల సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది. తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని 98 జీవో ప్రకటించి.తేదీ1-1996 సంవత్సరంలో కొంతమందికి జాబులు ఇచ్చి మరి కొంతమందికి కట్ ఒ్ డేట్ ను అమలు పరిచినారు వారి ఉద్యోగాల కోసం కోర్టుకు ఆశ్రమించగా 98 జీవో ప్రకారం. తేదీ 15-4-1986 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము నిర్వాసితుల గురించి ప్రాజెక్టులు జల విద్యుత్ ప్రాజెక్టులు మరియు డ్యాములు నిర్మాణం కోసం భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన వారికి పునరావాసం నిమిత్తము అరుదులైన వారికి ఉద్యోగాల కోసం ఏడాది లోపల కలెక్టర్ కు దరఖాస్తులు చేసుకుంటే ఆ జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తాం.1987. సంవత్సరంలో వన్ ఇయర్ నిబంధనను తొలగించి వారి ఉద్యోగాల కోసం భారీ మధ్యతరహాసాగు నీరు విద్యుత్ ప్రాజెక్టులలో జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు స్కాలర్ హెల్పర్ డ్రైవర్ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించవచ్చని ప్రభుత్వం జీవోను జారీ.2012 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో.30-4-1999 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి మరియు జాయింట్ కలెక్టర్ చిరంజీవిలు కలిసి శ్రీశైలం నిర్వాసితుల నిర్ణయం తీసుకొని ఈ ప్రకారం గా చేస్తే చాలామంది నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లా కలెక్టర్ 2025 కటాఫ్ డేట్లు నిర్ణయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడే నిర్వాసితులు 46 మంది హైకోర్టుకు అప్పీల్ చేసుకోగా కోర్టు తీర్పులో వారికి సాన అనుకూలంగా జడ్జిమెంట్ చెప్పినది నష్టపోయిన నిర్వాసిత బాధితుల కుటుంబాల్లో ఎవరు అరుదులుగా ఉన్న నిర్వాసితునికి ఉద్యోగాలు కల్పించాలని హైకోర్టు తీర్పు చెప్పింది. మిగతా జిల్లాలలో ఉన్న శ్రీశైలం 2000 మంది నిర్వాసితులకు ఆనాటి హైకోర్టు తీర్పు ప్రకారం వర్తింప చేస్తుందని ప్రభుత్వాలకు తెలుసు ప్రజా ప్రతినిధులకు తెలుసు అధికారులకు తెలుసు కానీ ఉద్యోగాల విషయంలో నష్టపరిహారాల విషయంలో వెనుకడుగు వేస్తున్న ప్రభుత్వం ఎందుకు అని శ్రీశైలం నిర్వాసితులు తెలంగాణ రాష్ట్ర ప్రగతి భవనం ప్రజావాణిలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి లిఖితపూర్వకంగా వారి సమస్యలను సమర్పించుకున్న 2000 మంది నిర్వాసితులు.

## అయ్యప్ప స్వాముల దీక్ష ఇరుముడి పూజలో రూలర్ డెవలప్మెంట్ ప్రజా వైద్యులు డాక్టర్ పగడాల శ్రీనివాస్

**కొల్లాపూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

అయ్యప్ప స్వాముల దీక్ష ఇరుముడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన ఉరిహరికృష్ణ స్వామి వారి ఆహ్వానం మేరకు కొల్లాపూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ గారు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బేమిని కురుమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలో పంచాయతీ ఎన్నికలు విజయవంతం

ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ ప్రక్రియలో జిల్లా ప్రజలు చూపిన బాధ్యతాభావంఅభినందనీయమని,భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని,జిల్లాలోని పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ నెల 22వ, తేదీన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతలు స్వీకరించి, ప్రజల అవసరాలు,ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రమాణం స్వీకరానికి ముందే సమస్యల పరిష్కారం





**కొల్లాపూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

వడ్ల కొనుగోలు కేంద్రాంలోనికి లారీలు రావడానికి ఇబ్బందులు పడుతున్న రైతుల అవస్థలను అర్థం చేసుకొని పెంట్లవెల్లి మండలం కేంద్రంలోని చౌడేశ్వరి గుడి రోడ్ లోని గుంతలను మట్టితో ప్రమాణ స్వీకరానికి ముందే మరమ్మాతులను చేయిస్తున్న సర్పంచ్ చిట్టెమ్మసురేందర్ గౌడ్,12 వ వార్డు మెంబెర్ యాగోస్.ఇంకా మున్ముందు పెంట్లవెల్లి గ్రామాని అభివృద్ధి పథంలోకి పరుగులు పెట్టించి గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తామన్నారు.కార్యక్రమంలో పెంట్లవెల్లి బి ఆర్ఎస్ పార్టీ మం వర్కింగ్ ప్రెసిడెంట్ వార్డు మెంబెర్ గోవు రాజు, నాయకులు మరికంటి హరీష్, వెంకటయ్య గౌడ్ తదితరులు పాలుగోన్నారు.

# ముగిసిన పల్లె పోరు

నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9 గంటల సమయానికి సగటున 25.38 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 60.63 శాతం,ఒంటి గంటకు 81.44 శాతం,తుది పోలింగ్ శాతం 88.36 శాతం ఓటింగ్ జరిగింది.కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేంద్ర బోయి ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం నుండి పోలింగ్ కేంద్రాల్లో పర్యటించి పోలింగ్ ప్రక్రియ పరిశీలించారు.

మూడవ విడత ఎన్నికలు జరుగుతున్న మూసాపేట మండలం జానంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం అడ్డాకల్ మండలం గుడిబండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అడ్డాకల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, మూసాపేట మండలం కొమిరెడ్డి పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో,ర బాలానగర్ మండలం మోతీ ఘనపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలానగర్ మండల కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, కేతిరెడ్డి పల్లి గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించి అక్కడున్న అధికారులకు సూచనలు చేశారు.జిల్లాలోని ఐదు మండలాల్లో ఉదయం 9 గంటల వరకు 25.38 శాతం పోలింగ్ నమోదవగా, ఉదయం 11 గంటల వరకు 60.63 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 81.44 శాతంపోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు.ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. సాధారణ ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ. ఏ ఎస్ పోలింగ్ కేంద్రాలను,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను,ఎప్పటి కప్పుడు సమావేశాల ద్వారా ఎన్నికల నిర్వహణ పై సూచనలు చేశారు.జిల్లాలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి జానకి లు పోలింగ్,కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన పటిష్ఠ చర్యల ఫలితంగా వారి సూచనలు మేరకు అధికారులు సమన్వయంతో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

# బాపన్ పల్లిలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను ఢీకొన్న కారు







**దామరగిద్ద డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో అతి వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కారు ఢీకొనడంతో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి భారీగా నీరు రోడ్డుపై వృధాగా ప్రవహించడంతో సమాచారం అందుకున్న గ్రామ ఉపసర్పంచ్ ఊరబాయి అంజప్ప వెంటనే స్పందించి చరవాణి ద్వారా మిషన్ భగీరథ ఏఈ ప్రసాద్‌ను సంప్రదించారు. లీకేజ్ అయిన పైప్‌లైన్‌ను తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ ఘటనతో గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ



**మల్దకల్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్):**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలకు 108 కేజీల వెండితో వెండి కవచాలు తయారు చేయడానికి గాను వెండిని సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు గ్రామానికి చెందిన మాచర్ల చంద్రిక కుటుంబ సభ్యులు 211 గ్రాముల వెండినీ దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేశారు. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రం స్వామి వారి చిత్రపటం ప్రసాదం బహూకరించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల అనుభవమే సమాజానికి దిక్సూచి

**– ప్రపంచ పెన్షనర్స్ డే సందర్భంగా పెన్షనర్లకు మార్గనిర్దేశం చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రపంచ పెన్షనర్స్ డే సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నగరంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన సమావేశానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత ఎప్పటికీ ముగియదని అన్నారు. ప్రభుత్వ విభాగాల్లో దశాబ్దాల పాటు నిబద్ధతతో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు సమాజానికి సజీవ గ్రంథాలని ఎమ్మెల్యే కొనియాడారు. వారి అనుభవం, క్రమశిక్షణ, విలువలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో ప్రభుత్వ ఉద్యోగుల సేవలు కీలకమని, ఆ సేవలకు పునాది వేసింది రిటైర్డ్ ఉద్యోగుల త్యాగమేనని ఆయన గుర్తు చేశారు. పరిపాలనా వ్యవస్థలో ఎదురైన సవాళ్లు, సాధించిన విజయాలు నేటి పాలనకు మార్గనిర్దేశకంగా నిలుస్తున్నాయని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవలు, విద్యా కార్యక్రమాలు, యువత అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత సేవ చేయవచ్చని సూచించారు. అనుభవజ్ఞులైన పెన్షనర్ల సలహాలు ప్రభుత్వ విధానాల అమలులో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పెన్షన్లు, వైద్య సౌకర్యాలు, ఇతర సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ



ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గండీడ్ మండలానికి చెందిన అనాథ పిల్లల సంరక్షణ కోసం రూ.50,000లను రిటైర్డ్ తహసీల్దార్ ఎస్. చంద్రశేఖర్ ఎమ్మెల్యే సమక్షంలో చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, రిటైర్డ్ ఉద్యోగులు ఎం. సాయిలు గౌడ్, బి. ప్రభాకర్, ఎ. ప్రభాకరాచారి, కె. అంజిలయ్యచారి, జగపతిరావు, బి. శ్రీనివాసులు, ఉద్యోగ సంఘాల నేతలు యుండి రమేష్ కుమార్, జి. రాజీవ్ రెడ్డి, ఆర్. చంద్రనాయక్, విజయ్ కుమార్, వరప్రసాద్, కె. రాజయ్య, ఎన్. శంకరయ్య, ఎ. నరేందర్, నాగభూషణం, పెన్షనర్ల సంఘం నాయకులు, నగర ప్రముఖులు, వివిధ శాఖలకు చెందిన పదవీ విరమణ చేసిన అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ నారాయణ ఉపసర్పంచ్ యశోదబసవరాజులకు ఘన సన్మానం



**దామరగిద్ద డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**
నూతన సర్పంచ్‌గా ఎన్నికైన నరనోళ్ల నారాయణ, ఉపసర్పంచ్‌లుగా ఎన్నికైన బొర్రా యశోదబసవరాజులను బుధవారం కమ్మరిగేరి ఎసి కాలనీ వాసులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ వెంకట రెడ్డి కూడా వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ అభిమానులు బొర్రా రాములు బసవరాజ్ కమ్మరిగేరి పాండు అశోక్ కాశప్ప, బొంబాయి నరసప్ప కమ్మరిగేరి ఎల్లమ్మ కమ్మరిగేరి లక్ష్మి కమ్మరిగేరి జాన్ సెంపేరి మొగులప్ప బసమల్ల అశోక్ కుమ్మరి ఆశప్ప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వరమ్మ గెలుపు

**–వెంకటేశ్వరమ్మ ను సన్మానించిన అంబేద్కర్ యూత్ గ్రామ పెద్దలు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17:**
అలంపూర్ నియోజకవర్గంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలో ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నె గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి వెంకట ేశ్వరమ్మ సల్వా రెడ్డి 389 ఓట్లతో గెలుపు పొందగా అంబేద్కర్ యూత్ గ్రామ పెద్దలు కలిసి గెలుపొందిన నూతన సర్పంచులు శాలువా,పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చిలో ప్రార్థన చేపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు ఘన సన్మానం



**– మండల ముదిరాజ్ సంఘం సభ్యులు**

**దామరగిద్ద డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన కావలి మొగులప్ప ముదిరాజును అలాగే కానుకుర్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన నారణోల నారాయణ ముదిరాజును బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజలిచ్చిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముదిరాజ్ సమాజానికి గర్వకారణంగా నిలిచే విధంగా నాయకత్వం వహిస్తూ పారదర్శక పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు నీలి వెంకటరాములు సత్తి సత్యనారాయణ తదితరులు పాల్గొని సర్పంచ్‌లకు అభినందనలు తెలియజేశారు.



# లెక్చలేర్ నుండి గ్రామ సర్పంచ్‌గా రమేష్ గెలుపు

**-ఎమ్మెల్సీ చల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డికి, అలంపూర్ ఎమ్మెల్యే విజయయుడికి గ్రామ ప్రజలకు ధన్యవాదములు కృతజ్ఞతలు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం పల్లెపాడు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాల రమేష్ 277 ఓట్ల మెజార్టీతో విజయం కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజుపై రమేష్ గెస్ట్ డిగ్రీ లెక్చరర్‌గా గద్వాలలో కోట కాలేజీలో పనిచేస్తూ గ్రామంలో సర్పంచ్ అవకాశం వచ్చినందుకు గ్రామం కొరకు గ్రామ అభివృద్ధి కొరకు చిన్న వయసులోనే అడుగు వేసి తన లెక్చలేర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగి కాంగ్రెస్ పార్టీ నాగరాజ్ అభ్యర్థి పై సై అంటే సై అంటూ పోటీలో పోటీపడి గెలుపు సాధించాడు.నూతన సర్పంచ్ అభ్యర్థిగా రమేష్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ నుండి నాకు ఈ అవకాశం ఇచ్చిన ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే



విజయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామానికి సేవ చేసే అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నర్వలో ముగిసిన పంచాయితీ పోరు

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి టీ హనుమంత రెడ్డి ఘన విజయం



**నర్వ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండలంలో మూడో విడత పంచాయతీ పోరులో హస్తం హవా చాటింది, నర్వ మండలంలోని 13 గ్రామపంచాయతీలో బుధవారం జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికల్లో 152 బూతుల్లో పోలింగ్ జరిగాయి 26178 మంది ఓటర్లు, ఓటర్లకు గాను22013 ంచుకున్నారు, అన్నారు మండల కేంద్రంలో త్రిమిక పోటీ జరగగా కాంగ్రెస్ పార్టీ నుండి మాదిరెడ్డి జలంధర్ రెడ్డి బలపరిచిన తీలేటి హనుమంత రెడ్డి, ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రత్యర్థులైన బిజెపి అభ్యర్థి వావిళ్ళ వెంకటేశ్వర రెడ్డి, కి 561, ఓట్లు పోలయ్యాయి, బిజెపి రెబెల్ అభ్యర్థి



వావిళ్ళ నరేందర్ రెడ్డి కి 595 ఓట్లు పోలైన వారిపై లపై, 981 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించడం పట్ల గ్రామస్తులంత ఆయనకు మంగళహారతులు పట్టారు, ఈ విధంగా పది వార్డులోను కూడా తన కైవసం చేసుకోవడం చరిత్రలో ఎన్నడు లేని విధంగా సర్పంచ్ తో పాటు 8 వార్డులను, రెండు వార్డులు ఏకగ్రీవం కావడం ఘనవిజయం సాధించారు, ఇదే విధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగాయి కాంగ్రెస్ పార్టీ ఆదిత్యత అధికంగా కొనసాగింది

# చందాపూర్ గ్రామ సర్పంచ్గా తిప్పర్తి పవన్ రెడ్డి ఘనవిజయం

## గ్రామ సర్పంచ్గా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు గ్రామ సర్పంచిగా కాకుండా గ్రామ సేవకునిగా పనిచేస్తా

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం లోని చందాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థి పై చందాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి 57 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నన్ను ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ సర్పంచిగా కాకుండా గ్రామ సేవకునిగా గ్రామ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తానని సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ సర్పంచిగా తన మన భేదం లేకుండా అర్హులైన



పేద ప్రజలకు ప్రభుత్వపరంగా అందే సంక్షేమ ఫలాలను నిస్వార్థంగా అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో విద్యా వైద్యం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన వెంట నాయకులు శ్రేయోభిలాషులు ఓటర్లు తదితరులు ఉన్నారు

## గోవింద క్షేత్రం ధనుర్మాస ఆహ్వాన పత్రిక విడుదల

నాగర్ కర్నూల్: డిసెంబర్ 17ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ గోవింద క్షేత్రం ధనుర్మాస ఉత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం శాసనసభ్యులు డా.రాజేష్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి ధనుర్మాస కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యతనిస్తాయని సంప్రదాయాలు,భక్తి శ్రద్ధలతో ధనుర్మాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బాలరాజు,ధనుర్మాస ఇంచార్జ్ పెద్దపులి సుధీర్,రమణ కుమార్,బాలకృష్ణ, దశరథం,ప్రసాద్ తో పాటు పలువురు భక్తులపాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన పెద్దాపూర్ గ్రామ పంచాయతీ నూతన సభ్యులు



**నాగర్ కర్నూల్: డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**
ఈ నెల 14న, జరిగిన పంచాయతీ ఎన్నికలలోభాగంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో గెలుపొందిన గ్రామ సర్పంచ్, మరియు పంచాయతీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగాఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నూతన సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మాపురం సర్పంచ్ అభ్యర్థిగా కల్పన శంకర్ నాయుడు గెలుపు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17:**
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థి కల్పన శంకర్ నాయుడు మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై గెలుపు.



## కుసుమూర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మోనేష్ విజయం

**కృష్ణ డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)**
కృష్ణ మండల పరిధిలోని కుసుమూర్తి గ్రామ పంచాయతీకి ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు చెందిన మోనేష్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీ పడగా, ఓటర్ల మద్దతుతో మోనేష్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. మోనేష్ విజయం సాధించడంతో గ్రామంలో టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన సర్పంచ్ మోనేష్ ఈ సందర్భంగా తెలిపారు.



## ఐనాపూరు గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినున్న శరణప్ప స్వామి

**కృష్ణ డిసెంబర్17 (ప్రజాజ్యోతి)**
కృష్ణ మండలం పరిధిలోని ఐనాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో శరణప్ప స్వామి ఘన విజయం సాధించారు. ఇటీవల నిర్వహించిన గ్రామ పంచా యతీ ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థులపై స్పష్టమైన మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన మద్దతుదారులు సంబరాలు నిర్వహించి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని నూతన సర్పంచ్ శరణప్ప స్వామి తెలిపారు.



# మహిళా విద్యతోనే సమానత్వానికి బాటలు

## – మెప్మా కార్యాలయంలో మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన శిక్షణకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మహిళా సంఘాల సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మహిళా సంఘాల ఖాతా వివరాలు, లోన్ వివరాలు తదితర అన్ని అంశాలు పూర్తిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలు సాంకేతికంగా బలపడితేనే స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని అన్నారు. “మహబూబ్‌నగర్ ఫస్ట్” అనే సంకల్పంతోనే మహిళల అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని తన సొంత నిధులతో చేపట్టినట్లు వెల్లడించారు.ఒక మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబమంతా విద్యావంతులవుతుందని, మహిళలు చదువుకుంటేనే సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ



శిక్షణ కార్యక్రమం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే శక్తివంతమైన అడుగుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడమే కాకుండా, మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 17ప్రజా జ్యోతి**

జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా నాగర్ కర్నూల్‌తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఓ ఫంక్షన్ హాల్ హాల్‌లో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 2025 సంవత్సరంలో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 12 మంది పెన్షనర్లకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అధ్యక్షులు జే.రామచంద్ర రెడ్డిపెన్షన్ పితామహుడు ధర్మస్వరూప్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి, జిల్లా శాఖ పనితనాన్ని అభినందించి సంఘ అధ్యక్షుడిగావిశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని సుప్రీం కోర్టు తీర్పును వక్తలు గుర్తు చేసారు.1982 డిసెంబర్ 17న,నకారా ఇచ్చిన కేసు తీర్పు చరిత్రాత్మకమని పెన్షన్ దయాదక్షిణ కాదని అన్నారు.పెన్షన్ రద్దు అధికారం ప్రభుత్వానికి లేదని డిసెంబర్ 17 ను జాతీయ పెన్షనర్స్ డేగా నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,మండల అధ్యక్షులు బుసిరెడ్డి



సుధాకర్ రెడ్డి,వార్డెన్ చెన్నయ్య,వెంకటశెట్టి,సంజీవ గౌడ్,అబ్దుల్లా ఖాన్,జానకి రాములు, పాండు,శ్రీనివాసులు,ప్రభాకర్,సుదర్శన్ గౌడ్,బాలాస్వామి,విశ్రాంత ఉద్యోగులు,కుటుంబ సభ్యుల హాజరయ్యారు.

# మురహారి దొడ్డిలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఘన విజయం




**417 ఓట్ల భారీ మెజారిటీతో కుమ్మరి పెద్ద నర్సప్పనర్సమ్మ ఎన్నిక**

**కృష్ణ డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

కృష్ణ మండల పరిధిలోని మురహారి దొడ్డి గ్రామ పంచాయితీకి బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కుమ్మరి పెద్ద నర్సప్పనర్సమ్మ ఘన విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థులపై 417 ఓట్ల భారీ మెజారిటీతో స్పష్టమైన ఆధిక్యతను కనబరిచి గెలుపొందారు. ఎన్నికల ప్రారంభం నుంచే ఆధిక్యాన్ని కొనసాగించిన నర్సప్పనర్సమ్మకు గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించడం విశేషంగా నిలిచింది. గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల విస్తరణ తాగునీరు పారిశుధ్యం రహదారుల అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని ఆమె ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకం విశ్వాసమే తన విజయానికి ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. కుమ్మరి పెద్ద నర్సప్పనర్సమ్మ విజయం మురహారి దొడ్డి గ్రామంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. గెలుపు అనంతరం ఆమె అనుచరులు గ్రామస్తులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ విజయం స్వతంత్ర అభ్యర్థిగా కుమ్మరి పెద్ద నర్సప్పనర్సమ్మపై గ్రామ ప్రజలకు ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని అందరి సహకారంతో మురహారి దొడ్డిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు

# ముడుమాల్ గ్రామ సర్పంచ్‌గా కురువ బాలరాజు ఘన విజయం

**కృష్ణ డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

కృష్ణ మండలంలోని ముడుమాల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కురువ బాలరాజు ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందిన ఆయన, గ్రామ ప్రజల ఆశీస్సులు మరియు అందరి సహకారంతో ముడుమాల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ మౌలిక వసతుల మెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహిస్తూ విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.



# మారమునగాల సర్పంచ్ అభ్యర్థిగా సురేష్ గౌడ్ విజయం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం మారమునగాల 2 గ్రామ సర్పంచి అభ్యర్థిగా175 ఓట్ల మెజార్టీతో సురేష్ గౌడ్ కాంగ్రెస్ గెలుపు



# ఎర్రవల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా అనిత కృష్ణసాగర్ గెలుపు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17:**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనిత కృష్ణసాగర్ భారీ మెజార్టీతో గెలుపు జోగులాంబ గద్వాల జిల్లాఅలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ గా అనిత కృష్ణ సాగర్ 253 ఓట్లతో గెలుపు.అనిత కృష్ణ సాగర్ మాట్లాడుతూ.. ప్రజలు మాపై దయ చూపి మమ్ములను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# నూతన సర్పంచులకు ఘన సన్మానం

## – ప్రజాసంఘాల నాయకులు రవీందర్ రెడ్డి




**దామరగిద్ద డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండల పరిధిలోని ఉడ్మాల్‌గిద్ద ముస్తాపేట దేశాయిపల్లి అయ్యవారిపల్లి గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను బుధవారం ప్రజా సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉడ్మాల్‌గిద్ద సర్పంచ్ సత్యమ్మ గోపాల్ అయ్యవారిపల్లి సర్పంచ్ అనంతమ్మ దేశాయిపల్లి సర్పంచ్ లాలప్ప ముస్తాపేట సర్పంచ్ సరస్వతి అంజిలయ్య గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఆశన్‌పల్లి లక్ష్మీపూర్ గ్రామాల నాయకులు గురుమూర్తి సాయిలు విజయ్ బాబు హన్మంతు రవీందర్‌రెడ్డి భగవంతు అరుణ్ రాజు సోము గోపాల్ తదితరులు హాజరై నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యవారిపల్లి సర్పంచ్ గా జిల్లెల జగత్ రెడ్డి ఘనవిజయం


- సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు
గ్రామ అభివృద్ధి ఏకే లక్ష్యంగా పనిచేస్తా



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచిగా సమీప సర్పంచ్ ప్రత్యర్థి పై జిల్లెల్ల జగత్ రెడ్డి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అదే మాదిరిగా ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలు లబ్ధిదారులైన పేద ప్రజలకే అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో గ్రామములో మౌలిక వసతులతో పాటు సిసి రోడ్లు నీళ్లు విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సర్పంచ్ గా ఎన్నికైన జిల్లెల్ల జగత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా గ్రామ ప్రజల సహకారంతో ముందుకెళ్తానని ఆయన వివరించారు. సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు మరో మారు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ వెంట ఆనంద్ రెడ్డి నాయకులు చిరంజీవి గ్రామ ప్రజలు పెద్దలు శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను కాటికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీసీ రిజర్వేషన్ మీద దొంగ నాటకాలు ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం**
**బీసీలను బొచ్చ పట్టుకొని రోడ్డుకీడ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం**
**గ్రామాలలో లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ**
**ముదిరాజ్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి**



**కొల్లాపూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి.**
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయబద్ధంగా,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులను రాష్ట్ర ముఖ్యమంత్రికి అవగాహనలేమి వలన బీసీలను బొచ్చ పట్టుకొని రోడ్డుకీడ్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కొల్లాపూర్ మండల పరిషత్ ఆఫీస్ భవనం ఆపోజిట్ టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం భవనంలో బుధవారం ఫ్రంట్ మీడియాతో మాట్లాడు తున్న కొల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జలకం మద్దిలేటి..బీసీల పేరు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కి బీసీల పేరుతో డ్రామా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం బీసీలు హిందు బీసీలు అంటూ జనగణన చేసి హిందు బీసీ లను విభజించి పాలించి వారిలో వారినే కొట్టుకునేటట్టు చేసిఅసెంబ్లీ లో బీసీ బిల్లు అంటూ అన్ని పార్టీలతో నేను బిల్లును పాస్ చేశాననిచెప్పుకుంటూ.డెడికేషన్ కమిషన్ ను ప్రజల ముందు ఉంచకుండా గవర్నర్ బీసీ బిల్లు ఆమోదముద్ర లభించకముందే,రాష్ట్రపతి బీసీ బిల్లు ను పాస్ చేయకముందే.బీసీలకు 42% రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఎన్నికలకు రాష్ట్ర ప్రజలను సిద్ధం చేసి.మళ్లీ బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ బిసి లోసగులను అడ్డం పెట్టి మీ రెడ్డి జాగృతి వ్యక్తుల ద్వారా హై కోర్ట్ లో పిటిషన్ వేయించి ఎలాగైనా ఈ హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తుందని తెలిసి మళ్ళీ బీసీ సంఘాలను మభ్యపెట్టడానికి చేసిన కుట్ర మళ్లీ గ్రామాలలో స్థానిక ఎన్నికల్లో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్తున్నట్టు నటిస్తూ అక్కడ స్పెషల్ లివ్ పిటిషన్ పేరిట కేసు ఫైల్ చేసి అక్కడి తీర్పు కూడా వ్యతిరేకంగా వస్తే దాన్ని చూయించి.మా ప్రయత్నం మేము చేస్తున్నాం దీనికి కారణం బీజేపీ అంటూ కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణ చేసి చేతులు దులుపుకోవొచ్చు అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం. లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో బీసీలే మిమ్ములను మీ పార్టీని తరిమికొట్టేన గ్రామాలను గుర్తుంచుకోండి.రాష్ట్రంలో బీసీలను నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బొందపెట్టాలని కొల్లాపూర్ తాలూకా ముదిరాజు సంఘం తాలూకా అధ్యక్షులు జలగం మద్దిలేటి గ్రామాలలో మూడో విడత ఎన్నికల్లో కూడా ఫస్ట్ విడత రెండో విడత జరిగిన ఎన్నికల గెలుపు స్థానాలుగా ఫలితాలు చేద్దామని ముదిరాజ్ బిడ్డలకు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీసీలంతా ఏకతాటిగా చేసి బీసీల రాజ్యాధికారం గా ఎదిగి తెలంగాణ భవిష్యత్ స్థానిక ఫస్ట్ విడత రెండో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకున్న స్థానాలు రాలేదు అంటే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీపై వసంతృప్తి వ్యతిరేకత ప్రజలు తీర్పు ఇచ్చినారు. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కామారెడ్డి డిక్లరేషన్ 42% బీసీ రిజర్వేషన్ అమలు చేస్తే రాబోయే మండల పరిషత్ ఎన్నికల్లో జిల్లా పరిషత్ ఎన్నికల్లో విజయాలు సాధించా అవకాశాలు ఉంటాయని బీసీ డిక్లరేషన్ తక్షణమే చేసి రాబోయే ఎన్నికలకు ఓటు వాడికి హక్కు కాంగ్రెస్ పార్టీకి నైతిక హక్కు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ముదిరాజు కొల్లాపూర్ తాలూకా నాయకులు జలగం మద్దిలేటి. మూడో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓటర్లను భయంతో గురిచేసి ఓట్లు మీరు వేయకపోతే మీకు ఇండ్లు రావు అని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు కానీ ఇంద్రమ్మ ఇల్లు వాళ్ళ అబ్బ సొమ్ము కాదు ప్రజాధనం ఎందుకంటే ప్రజల సొమ్ముతో కట్టిస్తున్న ఇందిరమ్మ ఇల్లు వాళ్ళ అయ్య సొత్తు కాదు అత్త సొమ్ము కాదు ఎందుకంటే ప్రజల సొమ్ము ప్రజల చేత ఎన్నుకోబడి నాయకులే ప్రజలు టాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు ఇంద్రమ్మ ఇల్లు కట్టిస్తున్నారు అంతేకానీ వేరే వాళ్ళ అయ్య ఇంట్లో నుంచి తెచ్చిన ఇల్లు కాదు అని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆరు రోజైనా నూరు వారైనా గ్రామాలలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పరిపాలన గురించి ఇప్పటికే పూర్తిగా ప్రజలకు అర్థమయిపోయినది.

# గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా పానుగంటి శ్రీదేవి ఘనవిజయం


**నన్ను ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలంలోని గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచిగా పానుగంటి శ్రీదేవి నరసింహ ఘనవిజయం సాధించారు.నాగర్ కర్నూల్ జిల్లా మూడో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యర్థి పై పొన్నొట్టి శ్రీదేవి నరసింహ ఉప్పునుంతల మండలంలోని అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించడం విశేషంగా భావించవచ్చు. అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన పానుగంటి శ్రీదేవి నరసింహ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకెళ్తానని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులతో పాటు సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామంలో నిస్వార్థంగా పరిపాలన కొనసాగిస్తానని గ్రామ ప్రజలందరూ కూడా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా సహాయ సహకారాలు అందించాలని గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్గా లక్ష్మీధర్మనాయక్ ఘన విజయం

- అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు
- గ్రామ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తా



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బొమ్మనపల్లి గ్రామ సర్పంచుగా సమీప ప్రత్యర్థి పై కేతావత్ లక్ష్మీ ధర్మనాయక్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె లక్ష్మీ ధర్మానాయక్ మాట్లాడుతూ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించినందుకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సాయ ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని సర్పంచ్ అభ్యర్థి కె లక్ష్మీ ధర్మానాయక్ స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వ పరంగా అందే ప్రతి సంక్షేమ పథకాలలో నిజమైన అర్హులైన పేద ప్రజలకు అందజేస్తామన్నారు. గ్రామంలో విద్యా వైద్యం ఉపాధి కల్పనపై ప్రత్యేక ఫోకస్ పెడతామని ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కే లక్ష్మీ ధర్మనాయక్ పేర్కొన్నారు.

## ఉత్కంఠ రేపిన అడ్డాకుల గ్రామపంచాయతీ ఎన్నికలు

**అడ్డాకుల సర్పంచ్గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దశరథ రెడ్డి, ఉప సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి సాయికుమార్ ఎన్నిక**



దశరథ రెడ్డి



సాయికుమార్

**అడ్డాకుల. డిసెంబరు 17 ( ప్రజాజ్యోతి)**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో బుధవారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దశరథ రెడ్డి 48 ఓట్ల స్వల్ప మెజారిటీ ఓట్లతో గెలుపొందారు. అడ్డాకులలోని 12 వార్డులకు గాను ఆరు వార్డులు టిఆర్ఎస్, ఐదు వార్డులు కాంగ్రెస్, మూడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రానందుకు స్వతంత్ర అభ్యర్థి అయిన సాయికుమార్ సాగర్ ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు.

## నర్వ గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి, ఉప సర్పంచ్ దండు అజయ్



**నర్వ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ గా తీయలేని హనుమంత రెడ్డి, ఉప సర్పంచ్ గా దండు అజయ్ లను ప్రజలు ఓటు వేసి ఎన్నుకోవడం జరిగింది, వారిని ఉపసర్పంచ్, దండు జయ్ కుటుంబ సభ్యులుతరపున పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యురాలు సోని, ఆరవ వార్డు సభ్యురాలు, ఆరే భాగ్యమ్మ,, దళిత సంఘ నాయకులు గుడిసె వెంకటయ్య, కట్ట నరసింహులు, బుజ్జన్న గుడిసె శ్రీనివాసులు, దండు నరేష్, కట్ట నరసింహులు, సామేలు, ఆరే శేఖర్ యాదవ్, నరసింహులు, పాల్గొన్నారు